నటుడిగా ప్రజల హృదయాలు గెలుచుకుని,
రాజకీయ నాయకుడిగా పేదల పక్షాన
నిలిచిన మహానేత ఎన్.టి.రామారావు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా
చిరస్మరణీయ సేవలు అందించారు.
రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల
ఆకలి తీర్చిన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా
ఘన నివాళులు అర్పిస్తున్నాను.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

శుక్రవారం 29.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 37 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



# రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు





- యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం
- వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి
- సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీ కేంద్ర కార్యాయంలో జెన్-జీతో మంత్రి లోకేష్ ఆత్మీయ భేటీ
- యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చిన మంత్రి

మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) : యువత అంకితభావం, సమష్టికృషి, త్యాగం అలవర్చుకోవాలని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడు సందర్భంగా జెన్-జీతో నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అ-య్యారు. యువత అభిప్రాయాలు తెలుసుకున్నారు. జెన్ జీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

**వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి :** రాష్ట్రానికి ఏఐ, క్వాంటం టెక్నాలజీలు వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యలో ఇప్పటికే పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చాం. పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కోసం ప్రజాప్రభుత్వం క్లస్టర్ బేస్డ్ విధానంతో ముందుకు వెళ్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించాం. డేటా, ఐటీ, క్వాంటం, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీ వంటి క్లస్టర్లు ఏర్పాటుచేస్తున్నాం. ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా ఎకోసిస్టమ్ నిర్మిస్తున్నాం. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం స్కిల్ డెవలప్ మెంట్ పై ప్రత్యేక దృష్టిసారించాం. రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి. వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి. యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అని స్పష్టం చేశారు.

**సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలి :** సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్ ను ఎక్కువగా వ్యాప్తి చేస్తున్నారు. డీఎస్సీపై ప్రతిపక్షనేత నిరాధార ఆరోపణలు చేసి బెంగళూరుకు పారిపోయారు. ముఖంపై బురదజల్లి మీరే తుడుచుకోవాలన్నట్లుగా ప్రవర్తించారు. దీనివల్ల లక్షలాది మంది యువత ఆందోళనకు గురవుతారు. వారి భవిష్యత్ ప్రమాదంలో పడుతుంది.

మిగతా 2లో...

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు



ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) : దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారులను గుర్తించి, వారిని వెనక్కి పంపించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మిగతా 2లో...

## గర్భిణిలు, శిశువుల కోసం అత్యాధునిక వైద్యం

- గుంటూరు జీజీహెచ్ మాతా-శిశు సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో ప్రారంభమైన శస్త్ర చికిత్సలు
- ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో 10 థియేటర్లు సిద్ధం
- శిశువుల అత్యవసర చికిత్స కోసం టోటల్ బాడీ కూలింగ్ మెషిన్ లు, హై ఫ్రీక్వెన్సీ వెంటిలేటర్లు రెడీ
- సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణానికి, జింఖానా తరపున రూ. 100 కోట్ల వ్యయశీ
- మంత్రి సత్యకుమార్ చొరవతో.. మెషిన్లు, పరికరాల కొనుగోళ్లకు రూ. 27 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం


3లో




## సీఎం అంటే కామన్ మ్యాన్ అనేలా పాలన



- మహిళలకు 33 శాతం సీట్లిస్తాం... జెన్-జీ, జెన్-అల్ఫాకు అవకాశాలిస్తాం
- 2029 ఎన్నికలకు సిద్ధం కావాలి... ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి
- వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళ్తాం... బడుగులకు అండగా ఉంటాం
- గొడ్డలి పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు
- డబ్బు పోతే సంపాదించుకోగలం... క్యారెక్టర్ పోతే కోలుకోలేం
- జై కార్యకర్త... జై జై కార్యకర్త ... మళ్లీ మళ్లీ ఎన్డీఏ రావాలి
- మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : జై కార్యకర్త... జైజై కార్యకర్త అంటూ మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నినదించారు. రెండు రోజుల మహానాడు ఆసాంతం కార్యకర్తే అధినేత అనే అంశాన్ని అడుగు అడుగునా ప్రతిబింబించేలా నడిచింది. మహానాడు రెండు రోజుల కార్యక్రమంలో జరిగిన ప్రసంగాల్లోనూ ఇదే ప్రతిఫలించింది. మిగతా 2లో...

## నీట్ పరీక్షలో ఇక నో లీకేజ్



- రంగంలోకి పీఎంఓ.. పేపర్ నుంచి సెంటర్ వరకు కట్టుదిట్టమైన నిఘా!

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. మిగతా 2లో...

## ఆడబిడ్డ కన్నీరు తుడిచిన మంత్రి కందుల దుర్గేష్



- భూదౌర్జన్యకారులపై కఠిన చర్యలకు ఆదేశాలు

నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్) : పేదలపై, మహిళలపై జరిగే అన్యాయాలను ఉపేక్షించబోమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నిడదవోలు పట్టణం సుబ్బరాజుపేటకు చెందిన మాండ్రుమాక శీలావతి అనే మహిళ భూదౌర్జన్యంపై గురువారం మంత్రి దుర్గేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగతా 2లో...

## సీఎం పదవికి సిద్ధరామయ్య వీడ్కోలు

- కర్ణాటక సీఎంగా డీకే శివ కుమార్..
- డిప్యూటీ సీఎంలుగా ముగ్గురికి అవకాశం!



బెంగళూరు (జర్నలిస్ట్ ఫైల్) : కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధ రామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మిగతా 2లో...

## నదుల అనుసంధానమే రాష్ట్ర భవిష్యత్తు

- సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు దూరదృష్టి అమోఘం: మంత్రి నిమ్మల



మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) : సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి అమోఘమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. నీటిపారుదల రంగ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వాలే బలమైన పునాది వేశాయని అన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడులో 'నీటిపారుదల అభివృద్ధి - నదుల అనుసంధానం' అంశంపై మంత్రి ప్రసంగించారు.

జలం ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న మంత్రి, ఈ విషయాన్ని గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారని తెలిపారు. పల్లెలు పట్టణాలుగా, పట్టణాలు మహానగరాలుగా అభివృద్ధి చెందడంలో నీటి వనరుల పాత్ర కీలకమని చెప్పారు.

ఈ ఏడాది జూన్‌లో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కలిసి తుంగభద్ర గేట్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కేవలం 22 నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.2,250 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తికాకుండానే ప్రారంభించి ప్రకాశం జిల్లా రైతులను గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2లో...

## రాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- అమరావతి ఐదు కోట్ల ఆంధ్రుల కల
- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) : 2024 ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చిన చారిత్రాత్మక ఘట్టమని, రాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజు కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ఆయన కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, మిగతా 3లో...

### మహానాడులో ట్రాన్స్‌జెండర్ ప్రసంగం

## ప్రత్యేక ఆకర్షణ

- తమ జీవితాల్లో వెలుగులు నింపింది తెలుగుదేశం ప్రభుత్వమే: వర్షిణీ

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) : తెలుగుదేశం పార్టీ మహానాడులో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్‌కు మాట్లాడే అవకాశం కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యక్తిగత సహాయకురాలు (పీఏ) వర్షిణీ మహానాడు వేదికపై మాట్లాడి అందరి దృష్టిని ఆకర్షించారు.

ఈ సందర్భంగా వర్షిణీ మాట్లాడుతూ తమలాంటి ట్రాన్స్‌జెండర్లకు ఇంత పెద్ద రాజకీయ వేదికపై మాట్లాడే అవకాశం కల్పించడం గర్వకారణమని అన్నారు. ట్రాన్స్‌జెండర్ సమాజానికి గుర్తింపు, గౌరవం, ఆత్మవిశ్వాసం కల్పించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు



తీసుకున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం చేయని విధంగా స్టేట్ వెల్ఫేర్ ట్రాన్స్‌జెండర్ బోర్డును ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ట్రాన్స్‌జెండర్లకు పెన్షన్లు, గృహాలు కల్పించి ఆర్థిక భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో తమ జీవితాల్లో మళ్లీ చీకట్లు నింపే ప్రయత్నం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 3లో...

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు



(మొదటి పేజీ తరువాయి)

గురువారం గుజరాత్‌లోని గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో రూ. 340 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జాతీయ భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సరిహద్దుల రక్షణ కోసం కఠిన చర్యలు కొనసాగుతాయని పునరుద్ఘాటించారు.

**బెంగాల్‌లో మారుతున్న పరిస్థితులు :** ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో మారుతున్న పరిస్థితులపై అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. గతంలో మమతా బెనర్జీ పాలనలో నిత్యం చొరబాట్లు జరిగేవని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వలసదారులు తమంతట తామే స్వచ్ఛందంగా వెనక్కి వెళ్తున్నారని, అలా వెళ్లేవారిపై ఎలాంటి కేసులు ఉండవని తెలిపారు. ఒకవేళ స్వచ్ఛందంగా వెళ్లకపోతే, బలవంతంగానైనా వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు.

**బీఎస్ఎఫ్‌కు వేగంగా భూమి కేటాయింపు :** సరిహద్దుల్లో ఫెన్సింగ్ (కంచె) పనుల అడ్డంకులు తొలగిపోవడంపై హోంమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (దీూఖీ) మౌలిక వసతుల బలోపేతం కోసం కేవలం వారం రోజుల్లోనే 600 హెక్టార్ల భూమిని కేటాయించినందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు.

**గుజరాత్‌లో పలు కార్యక్రమాలు :** మూడు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా అమిత్ షా పలు సామాజిక బాధ్యత (జూ=)నిధుల కింద నిర్మించిన జెద్వా గ్రామీణ చెరువు పునరుద్ధరణ, నూతన గ్రంథాలయాలు, ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రారంభించారు. వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం అహ్మదాబాద్‌లో 'భారత్ మాతా స్క్వేర్'తో పాటు మాతా ఉమియా ధామ్ కాంప్లెక్స్‌లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించనున్నారు. భారత్‌లో జరగబోయే ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్, వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల మౌలిక వసతుల సన్నద్ధతపై షాహిబాగ్ సర్క్యూట్ హౌస్‌లో జరిగే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి కూడా ఆయన అధ్యక్షత వహించనున్నారు.

## నీట్ పరీక్షలో ఇక నో లీకేజ్



(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ వైద్య విద్యా ప్రవేశ పరీక్ష నిర్వహణపై దృష్టి సారించింది. జూన్ 21న జరగబోయే నీట్ రీ ఎగ్జామినేషన్‌ను పక్కాగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం నేరుగా రంగంలోకి దిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్‌తో పాటు పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పీఎంఓ ప్రత్యక్ష పర్యవేక్షణ :** ప్రశ్నపత్రాల రూపకల్పన , ప్రింటింగ్, రవాణా నుంచి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల చేతికి అందే చివరి నిమిషం వరకు ప్రతి దశను పీఎంఓ అధికారులు నిశితంగా పర్యవేక్షించనున్నారు. నీట్ రీ టెస్ట్ ఏర్పాట్లపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వయంగా దృష్టి సారించారు. పరీక్షకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను ఆయన నిరంతరం అడిగి తెలుసుకుంటున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గత పరీక్షలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు రాగానే ప్రధాని ఆదేశాల మేరకే ఆ పరీక్షను రద్దు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవ్వడంతో ఈసారి భద్రతను మునుపెన్నడూ లేనంత కట్టుదిట్టం చేస్తున్నారు.

**కఠినమైన నిఘా నీడలో రీ టెస్ట్ :** దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు రాయబోతున్న ఈ రీ టెస్ట్ కోసం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రవేశ పరీక్ష విశ్వసనీయతను కాపాడేందుకు, చరిత్రలోనే అత్యంత కఠినమైన నిఘా నీడలో జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించేందుకు పలు ప్రభుత్వ విభాగాలు, ఏజెన్సీలు సర్వసన్నద్ధమవుతున్నాయి.

## నదుల అనుసంధానమే రాష్ట్ర భవిష్యత్తు



(మొదటి పేజీ తరువాయి)

తర్వాత వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ. 2,500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. అలాగే శ్రీశైలం డ్యాం మరమ్మతులకు రూ. 203 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

గత 23 నెలల్లో భారీ నీటిపారుదల శాఖలో రూ. 23 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్న మంత్రి, వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు కార్యాచరణ రూపొందించారని చెప్పారు. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రూ. 1,300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేసి 439 టీఎంసీల నీటిని తరలించడం ద్వారా రాష్ట్రానికి రూ. 30 వేల కోట్ల ఆదాయం సృష్టించగలిగామని పేర్కొన్నారు. విధ్వంస రాజకీయాలే గత ప్రభుత్వ లక్షణమని విమర్శించిన మంత్రి, రాయలసీమకు జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు.

# సీఎం అంటే కామన్ మ్యాన్ అనేలా పాలన

(మొదటి పేజీ తరువాయి)



కార్యకర్తను మరిచిపోవద్దు అంటూ స్వయంగా చంద్రబాబు నేతలకు దిశా నిర్దేశం చేశారు. కేడర్.. కేడర్.. కేడర్.. ఇదే తారక మంత్రం కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం రెండో రోజు మహానాడు సందర్భంగా సీఎం చంద్రబాబు ముగింపు ఉపన్యాసంలో వివిధ కీలకాంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ..."వర్చువల్ మహానాడు విజయవంతమైంది. అదరగొట్టింది. అత్యద్భుతంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నేతలు హాజరయ్యారు. ఈ రెండు రోజుల మహానాడులో ఏకంగా 24.5 లక్షల మంది హాజరు కావటం ఓ రికార్డు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకి మాత్రమే సాధ్యం. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరిస్తూ ఈ మహానాడులో వారికి భాగస్వామ్యం కల్పించాం. ఆకాశమే హద్దుగా పార్టీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాం. నేతలు, కార్యకర్తలను చూసి నేను కూడా పోటీ పడే పరిస్థితి వచ్చింది. శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ పాదాభివందనం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ. 160 కోట్ల మేర ఖర్చు చేశాం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నాను. టీడీపీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. కార్యకర్తల బిడ్డలకు విద్య, సాధికారత, నైపుణ్యం లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాం, బూత్ కమిటీలు, యూనిట్లు, క్లస్టర్ల వరకూ అందరికీ న్యాయం చేస్తున్నాం. ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను. ప్రజల కోసం, పని చేసే కార్యకర్తల కోసం నేతలు కూడా పనిచేయాలి. పార్టీ కోసం, జెండా కోసం నేతలు, కార్యకర్తలు తమ ఆస్తులు అమ్ముకున్నారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే నాకు శిరోధార్యం."అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**రాష్ట్రం మీద గొడ్డలి వేటు పడకూడదు :** "రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నేరాలు ఘోరాలు చేస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వాటిని నేను ఎప్పుడూ ఊహించలేదు. బాబాయిని హత్య చేసి నాచేతికే మరక అంటించే ప్రయత్నం చేశారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయింది.. ప్రతిపక్షహోదా పోయింది.. అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్ర, కుతంత్రాలు మాత్రం మానటం లేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు ఇతర వర్గాలు విభాగాలుగా ఉంటాయి. కానీ గొడ్డలి పార్టీకి గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల కోసం పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ కూడా మరో విభాగంగా గొడ్డలి పార్టీకి ఉంది. ఇలా ఏడు విభాగాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోంది. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు అర్థమయ్యే చెప్పడాన్ను ఎంత బాధ్యతగా తీసుకుంటారో... గొడ్డలి పార్టీ కుట్రలను ఎండగట్టే విషయంలోనూ అంతే బాధ్యత తీసుకోవాలి. గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలకు వివరించాలి... వాళ్లు చేసే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇవన్నీ చేయాలంటే పబ్లిక్‌తో కనెక్టివిటీ అనేది ముఖ్యం. వాళ్ల తప్పులను ఎండగడుతున్న సందర్భంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. ఏ స్థాయి వాళ్లకైనా క్యారెక్టర్ ముఖ్యం. మరక అంటకూడదు. ఎవరూ వేలెత్తి తప్పు పట్టని విధంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలి. ప్రజా జీవితంలో ఉండే వాళ్లకు ఓపిక అవసరం. స్థానిక ఎన్నికల్లో మనం అంతా కలిసి సత్తా చాటాలి. ప్రతి ఎన్నికల్లో గెలవాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు, నేతలు, కార్యకర్తలతో సమన్వయంతో పాటు సఖ్యతతో మెలగాలి. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అనేదే నినాదమే మనది కావాలి."అని టీడీపీ అధినేత పిలుపు ఇచ్చారు.

**గతంలో పరదాల పాలన... ఇప్పుడు ప్రజల మధ్య పాలనలి :** "గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అన్ని వ్యవస్థలు విధ్వంసం అ-య్యాయి. అన్నింటినీ గాడిన పెట్టి పని చేస్తున్నాం. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సంక్షేమం చేస్తూనే... అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నాం... పెట్టుబడులు తెస్తున్నాం. విభజన తర్వాత మనపై నమ్మకంతోనే రైతులు రాజధాని అమరావతి కోసం భూములిచ్చారు. గత పాలకులు ప్రజావేదికను కూల్చారు, పెట్టుబడులను తరిమేసి విధ్వంసం సృష్టించారు. వారు సృష్టించిన విధ్వంసంతో రాష్ట్రానికి పెట్టుబడిదారులు రావాలంటే భయపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి విశ్వాసం కల్పించాం. అమరావతిని, పోలవరం ప్రాజెక్టు, స్టీల్ ప్లాంట్‌లను తిరిగి నిలబెట్టేందుకు కేంద్రం సహకారం అందించింది. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. ఇదేమీ సులువుగా అయిపోలేదు. గత పాలకులు చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పు కారణంగా ఏపీ దివాలా తీసే పరిస్థితికి చేరుకుంది. వాటన్నింటినీ రీషెడ్యూలు చేసి అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రూ. 12 వేల కోట్లతో మళ్లీ కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ సరిదిద్దాం. కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు, కలెక్టర్ల సదస్సులు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. గతంలో పరదాల పాలన జరిగితే ఇప్పుడు ప్రజల మధ్య పాలన చేస్తున్నాం. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకం అందిందా లేదా అని తనిఖీ చేస్తున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్ అనే విధానంలో మా పాలన కొనసాగుతోంది. గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ, ఆర్సెలార్ మిట్టల్ లాంటి సంస్థలు వచ్చాయంటే చాలా సంతోషం అనిపించింది. 23 నెలల్లోనే రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలిగాం. ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేస్తున్నాం. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ ఆశయాన్ని శిరోధార్యంగా భావించి అభివృద్ధి చేస్తున్నాం. ఆదాయం లేకుండా, అప్పులు చేసి సంక్షేమం చేయటం ఏమిటి? సంపద సృష్టించి సంక్షేమం ఇవ్వటమే టీడీపీ లక్ష్యం. మొదటి తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం 2.0 లాంటి పథకాలను అందిస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ఆశయం. అందరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించేలా పెట్టుబడి దారుల్లో నమ్మకాన్ని కల్పిస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి. సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ ఇలా అన్నిటికీ తేదీలు నిర్దేశించి ఒప్పందాలు చేసుకుంటున్నాం. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టు ఏపీకి వచ్చిందంటే రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎలా ఉందన్నది తెలుస్తోంది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**సర్వతోముఖాభివృద్ధి దిశగా ఏపీ :** "పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు తగిన మానవ వనరుల్ని కూడా తయారు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. నైపుణ్యాల కల్పన కోసం దేశంతో పాటు అంతర్జాతీయంగా అత్యుత్తమ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలను ఏపీకి తీసుకువస్తున్నాం. ఏఐ, క్వాంటం లాంటి అంశాల్లోనూ మన యువతకు పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. అసాక్షి అనే అక్రమ పత్రిక ద్వారా మెగా డీఎస్సీపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు. వారు చేస్తున్న కుట్రలు కుతంత్రాలు ఇక పని చేయవు. యువతలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తే దుష్ప్రచారం చేసిన వారిని నడి రోడ్డున నిలబెడతాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు. రాష్ట్రంలో నీటి భద్రత కోసం సాగునీటి ప్రాజెక్టుల కేలండర్ విడుదల చేశాం. రూ. 40 వేల కోట్ల వ్యయంతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వం-కూ అన్ని ప్రాజెక్టులూ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. గోదావరి నుంచి కావేరి అనుసంధానం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. గోదావరి నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించాలని ఆలోచన చేస్తున్నాం. భూమినే జలాశయంగా చేసుకుని పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు చేశాం. ప్రస్తుత ఎండా కాలంలోనూ రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా ఈసారి వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నా.. సరైన నీటి నిర్వహణతో ఇబ్బందులు లేకుండా చేయాలని నిర్ణయించాం. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆ ప్రాంతంలోని పంటలకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేస్తాం. కోస్తా జిల్లాల్లో ఆక్వాసాగుకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్‌ను ఇచ్చేలా చర్యలు చేపట్టాం. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేస్తుంది. గుంతలు లేని రోడ్లుగా రాష్ట్ర రహదారులను తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకున్నాం. విద్యుత్ కొనుగోలులో 38 పైసల మేర తగ్గించాం. రూ. 4,462 కోట్లు విద్యుత్ భారం ప్రజలపై లేకుండా ట్రూడౌన్ చేశాం. భవిష్యత్తులో రూ. 1.20 మేర విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఒక్కరూ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయండి. ఏపీలో తయారయ్యే ఉత్పత్తులు పూర్తి నాణ్యతతో తయారవ్వాలన్నదే మా లక్ష్యం. డ్వాక్రా ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ కల్పించాం. చెత్తపన్ను రద్దు చేసి గత పాలకులు వదిలి వెళ్లిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాం. అన్ని పౌరసేవలనూ వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించేలా చర్యలు చేపట్టాం. ధృవపత్రాలు కూడా దాని ద్వారానే అందుబాటులో ఉంచేలా చేశాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యం :** "మహిళా మహానాడు ఇది. వారికి అంకితం చేస్తూ దీనిని నిర్వహించుకున్నాం. దేశంలోనే మొదటి సారి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టీడీపీ నిలిచింది. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్తు కోసమే. గతంలో ఐటీ ఇప్పుడు ఏఐ, క్వాంటం అల్గారిథమ్స్ లాంటి అంశాలను యువత కోసమే తెచ్చాం. మహిళల కోసం, యువత కోసం, బీసీ వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు పార్టీ రుణపడి ఉంటుంది. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. రాష్ట్రంలో టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమే. ప్రశాంతతకూ, మానసిక ఆనందానికి కేంద్రాలుగా ఆధ్యాత్మిక ప్రదేశాలను తీర్చిదిద్దుతాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపింది. ఎన్డీఏ ప్రభుత్వం చేసిన పనుల్ని క్యాడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలి. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలి. అర్హులకు పథకాలు అందేలా చూడాలి. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలి. మహానాడును గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ అభినందనలు, ధన్యవాదాలు."అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు.

# రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియా సమాచారంపై యువత క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవాలి.

**యువత అంకితభావం, సమిష్టి కృషి, త్యాగం అలవర్చుకోవాలి :** యువత తమకు నచ్చిన రంగంలో విజయం సాధించాలంటే కలిసికట్టుగా పనిచేయాలి. నేను టీమ్ వర్క్‌ను విశ్వసిస్తా. కొన్ని త్యాగాలు కూడా చేయాలి. నేను బాబు గారితో పోటీపడాలంటే బాబు గారి కంటే ఎక్కువ కష్టపడాలి. ఈ రోజు నేను సక్సెస్ అయ్యానంటే కోటిమంది కార్యకర్తలు కారణం. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదు. నా పాషన్ ప్రజలకు సేవ చేయడం, ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెం.1 చేయడం. పాషన్ అనేది చాలా అవసరం. తర్వాత టీమ్ వర్క్, త్యాగం. కుటుంబ సభ్యులతో నేను ఎక్కువ సమయం గడపలేకపోతున్నాను. నా లక్ష్యం ఒక్కటే బాబు గారితో, మోదీ గారితో పోటీపడాలి. విజయానికి దగ్గరి దారులు లేవు. కష్టపడటం ఒక్కటే మార్గం. ఇతర నగరాల గురించి ఎంతకాలం మాట్లాడుకుంటాం. అమరావతి, విశాఖ, రాయలసీమ గురించి కూడా మాట్లాడుకోవాలి.

**యువత రాజకీయాల్లోకి రావాలి :** యువత రాజకీయాల్లోకి రావాలి. తెలుగుదేశం పార్టీ యువతకు అనేక అవకాశాలు కల్పిస్తోంది. గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యుడు కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యువత పోరాటం అలవర్చుకోవాలి. పాదయాత్రలో నేను ప్రతిరోజూ పోరాడాను. నా స్టూల్ లాక్కున్నారు. మైక్ లాక్కున్నారు. ప్రతిరోజూ పోరాటమే. జీవితం ఎప్పుడూ స్ట్రెయిట్ లైన్ లా ఉండదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయాను. 2024 ఎన్నికల్లో 91వేల మెజార్టీతో విజయం సాధించాను. ఆ రోజు భయపడి ఉంటే.. ఇది సాధ్యమయ్యేది కాదు. కొంతమంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది సరికాదు. ఒక్క పరీక్ష మీ జీవితాన్ని నిర్ణయించలేదనే విషయాన్ని గ్రహించాలి. విద్యార్థులకు అన్ని విధాలా అండగా నిలుస్తాం.



**మహిళలకు మద్దతుగా నిలవాలి :** మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. మా ఇంట్లో మా అమ్మ, బ్రాహ్మణి ఈ విషయంలో స్ఫూర్తిగా నిలిచారు.

యువతకు ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పనిచేస్తున్నామని, రాష్ట్రానికి రాయల్ ఎన్ ఫీల్డ్ ఎంత ముఖ్యమో.. పచ్చళ్లు పెట్టే కంపెనీ కూడా అంతే ముఖ్యమని, ఎంఎస్ఎంఈల వల్ల ఎక్కువ ఉద్యోగాలు వస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ నాలుగో ఏడాది చదువుతున్న గుంటూరుకు చెందిన వేమూరి సాత్విక్, విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసిన చరణ్ యాదవ్, కేఎల్ యూలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విజయవాడకు చెందిన సత్యసాయి పవన్ కుమార్, అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ బయోలజీలో మూడో ఏడాది విద్యనభ్యసిస్తున్న ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

## ఆడబిడ్డ కన్నీరు తుడిచిన మంత్రి కందుల దుర్గేష్



(మొదటి పేజీ తరువాయి)

శీలావతి తెలిపిన వివరాల ప్రకారం, తమకు వారసత్వంగా వచ్చిన ఐదు సెంట్ల స్థలాన్ని వైసీపీకి చెందిన ఊర్ల హరికృష్ణ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. తాను దెందులూరులో అత్తగారింటికి వెళ్లిన సమయంలో స్థలాన్ని తనదిగా ప్రకటిస్తూ దౌర్జన్యానికి దిగాడని, ప్రశ్నించగా తనపై భౌతిక దాడులకు పాల్పడ్డాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలువురు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని, చివరి ఆశగా మంత్రి దుర్గేష్‌ను ఆశ్రయించానని పేర్కొన్నారు.

బాధిత మహిళ ఆవేదన విన్న మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. మహిళలను వేధించినా, పేదల ఆస్తులను ఆక్రమించినా ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. వెంటనే స్థానిక సీఐ, ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

బాధిత మహిళ కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, పేదల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

మంత్రి దుర్గేష్ తక్షణ స్పందనపై బాధితురాలు శీలావతి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని పేర్కొంటూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం పదవికి సిద్ధరామయ్య వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌భవన్‌కు వెళ్లి.. తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. అయితే ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో.. ఆయన కార్యదర్శికి లేఖ అందజేశారు సిద్ధరామయ్య. గవర్నర్ బెంగళూరుకు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై అధికారిక నిర్ణయం తీసుకోనున్నట్లు లోక్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.


రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య.. పార్టీ అధిష్ఠానం సూచనల మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ ఐక్యత దృష్ట్యా పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అసెంబ్లీలో స్పష్టమైన మెజార్టీ ఉందని.. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా తనకు సహకరించిన ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సిద్ధరామయ్య.

తన రాజకీయ జీవితాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయాల్లోకి రావడం యాదృచ్ఛికమని, తమ కుటుంబంలో ఇంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరని అన్నారు. 2006లో కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ తనకు ఎన్నో అవకాశాలు కల్పించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా రెండు సార్లు, ప్రతిపక్ష నేతగా రెండు సార్లు పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

తన ప్రభుత్వ పనితీరుపై మాట్లాడిన సిద్ధరామయ్య... ఎన్నికల హామీల్లో ఎక్కువ భాగం అమలు చేశామని పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే ఐదు గ్యారంటీ పథకాలను ప్రారంభించామని తెలిపారు. ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేసినప్పటికీ ప్రజల కోసం పని చేయడంలో వెనుకడుగు వేయలేదని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం భవిష్యత్తులో ఏ బాధ్యత అప్పగించినా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.

**కర్ణాటక సీఎంగా డీకే శివ కుమార్..**

కర్నాటక రాజకీయాల్లో ఉత్కంఠకు తెరపడింది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. ఆయన స్థానంలో కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైంది. మే 29, శుక్రవారం జరగబోయే కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఆయనను అధికారికంగా లీడర్‌గా ఎన్నుకోనున్నారు. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను



బ్యాలెన్స్ చేయడానికి కొత్త ప్రభుత్వంలో ఇద్దరు లేదా ముగ్గురు డిప్యూటీ సీఎంలను నియమించే అవకాశం ఉంది. లింగాయత్, దళిత సామాజిక వర్గాల నుంచి వీరు ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో బెంగళూరు నగరవ్యాప్తంగా పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. రాజ్ భవన్, డీకే శివకుమార్ నివాసం, సిద్ధరామయ్య నివాసాల వద్ద వెయ్యి మందికి పైగా అదనపు పోలీసు బలగాలను మోహరించారు. సిద్ధరామయ్య రాజీనామాతో కర్ణాటక రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసినట్లయింది.

# రాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి తీసుకొచ్చిన నిధులు, పెట్టుబడులపై వివరించారు.

ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ "ఐదు అక్షరాల్లో నిండిపోయిన ఐదు కోట్ల ఆంధ్రుల కల అమరావతి" అని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల మద్దతు ప్రకటించిందని, ఇప్పటికే రూ. 7,100 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. రైతుల త్యాగాలకు న్యాయం జరిగేలా ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోందని చెప్పారు.

విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని మళ్లీ దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం పునర్నిర్మాణ మహాయజ్ఞం చేపట్టిందన్నారు. కోల్పోయిన పెట్టుబడులను తిరిగి రాష్ట్రానికి తీసుకురావడం, నిలిచిపోయిన ప్రాజెక్టులకు మళ్లీ ఊపిరి పోయడం, యువతకు కొత్త అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు.

పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి తెలుగు జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోలవరం పూర్తయితే 30 లక్షల ఎకరాలకు నీటి స్థిరీకరణతో పాటు 540 గ్రామాలకు తాగునీరు అందుతుందని తెలిపారు. గతంలో నిలిచిపోయిన పనులను వేగవంతం చేసి ప్రాజెక్టును పురోగతిలోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం రూ. 11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ ప్రకటించడంతో పరిశ్రమకు మళ్లీ జీవం వచ్చిందన్నారు. మూతపడే పరిస్థితి నుంచి లాభాల దిశగా విశాఖ ఉక్కుకర్మాగారం అడుగులు వేస్తోందని చెప్పారు.

రాష్ట్రానికి ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్ల రైల్వే నిధులు తీసుకొస్తున్నామని, 316 ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు, 73 అమృత్ భారత్ స్టేషన్లు, 16 వందే భారత్ రైళ్లు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. గత రెండేళ్లలో రూ. 25 వేల కోట్ల జాతీయ రహదారి ప్రాజెక్టులు రాష్ట్రానికి మంజూరయ్యాయని పేర్కొన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు వేగంగా సాగుతున్నాయని, గూగుల్ ఏఐ హబ్, గ్రీన్ హైడ్రోజన్, బీపీసీఎల్, ఆర్సెలర్ మిత్తల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడించారు. ప్రపంచ స్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుండటం రాష్ట్ర నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.

పెట్టుబడులు వచ్చిన చోటే ఉద్యోగాలు, అభివృద్ధి అవకాశాలు వస్తాయని పేర్కొన్న పెమ్మసాని, పీఎం సూర్యఘర్, ఎలక్ట్రిక్ బస్సులు, 4జీ టవర్లు, ఆప్టికల్ ఫైబర్, టూరిజం ప్రాజెక్టులతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు.

రాష్ట్రపునర్నిర్మాణానికి విశేష సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహానాడులో ట్రాన్స్‌జెండర్ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణ



(మొదటి పేజీ తరువాయి)

2024 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ మార్పుతో తిరిగి తమ జీవితాల్లో ఆశలు చిగురించాయని తెలిపారు. తనకు పీఏగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గల్లా మాధవికి జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు.

మరోవైపు మహానాడులో మహిళా సాధికారతపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మహిళా నేతలు మాట్లాడారు. మహిళలకు గౌరవం, అవకాశాలు, ఆత్మస్థైర్యం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు. మహిళ అంటే కేవలం వ్యక్తి కాదని, కుటుంబానికి ధైర్యం, సమాజానికి స్ఫూర్తి అని టీడీపీ నమ్ముతుందని తెలిపారు.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం' దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయమని మహిళా నేతలు అభిప్రాయపడ్డారు. మహిళలకు రాజకీయ నిర్ణయాల్లో సమాన భాగస్వామ్యం కల్పించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.

మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొంటూ, మహిళ బలపడితే కుటుంబం, సమాజం బలపడుతుందని వివరించారు. పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు తిప్పికొట్టాలని మహిళా నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నేడు ఏపీటీఎఫ్ రాష్ట్ర నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం మే 29న విజయవాడ సమీపంలోని పోలకంపాడు (తాడేపల్లి) లోని ఆర్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశంలో రాబోయే రెండేళ్ల కాలానికి సంబంధించి నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కౌన్సిలర్లు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటివరకు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమాలు, కార్యాచరణ ప్రణాళికపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల హక్కుల సాధన, విద్యారంగ అభివృద్ధి కోసం ఏపీటీఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# మహానాయకుడు ఎన్టీఆర్



**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్ )**:కథానాయకునిగా, మహా నాయకునిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా మహనీయుడు నందమూరి తారక రామారావు అని ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు యడ్లపల్లి వాణి తెలిపారు. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పల్లపాడు గ్రామంలో మండలం నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# గర్భిణిలు, శిశువుల కోసం అత్యాధునిక వైద్యం

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్)** : పేదలకు ఉత్తమ వైద్య సేవల్ని చేరువ చేయడంలో కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో ఒకే భవనంలో మహిళలు, గర్భిణిలు, శిశువులు, పిల్లల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఉచిత వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా రూ. 127 కోట్ల వ్యయంతో 600 పడకలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో డాక్టర్ కానూరి–జింఖానా 'మాతా శిశు సంరక్షణ సూపర్ స్పెషాల్టీ బ్లాక్ 'లో మహిళల మాతృత్వానికి సంబంధించిన అత్యంత క్లిష్టతరమైన శస్త్రచికిత్సల కోసం సిద్ధంచేసిన ఏడు ఆపరేషన్ థియేటర్లు గురువారం నుంచి అందుబాటులోనికి రావడం ప్రారంభమైంది. తొలి రోజు (గురువారం) రెండు ఆపరేషన్లు జరిగాయి. ఇవి కాకుండా శిశువులు, పిల్లల కోసం ప్రత్యేకంగా మూడు ఆపరేషన్ థియేటర్లు ఇక్కడ సిద్ధం చేశారు. ఈ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో

వైద్య సేవలను ఇటీవల సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఎక్విప్మెంట్స్ పనితీరు గమనించడం పూర్తి కావడంతో అత్యాధునిక సౌకర్యాల మధ్య శస్త్ర చికిత్సలు గురువారం నుంచి మొదలయ్యాయి. శిశు సంరక్షణలో కీలకంగా వ్యవహరించే 'టోటల్ బాడీ కూలింగ్', హై ఫ్రీక్వెన్సీ వెంటిలేటర్లు వంటి అత్యాధునిక సదుపాయలు ఈ బ్లాక్ లో కల్పించారు.

ఐదు అంతస్తుల్లో కలిపి సిద్ధం చేసిన 600 పడకల్లో 300 గైనిక్, 120 నవజాత శిశువులు, 12 ఏళ్లలోపు కలిగిన చిన్నారుల కోసం 180 చొప్పున పడకలు కేటాయించారు. వేలల్లో, లక్షల రూపాయల్లో వ్యయంతో కూడుకున్న వైద్యశీ పేదలకు ఇక్కడ ఉచితంగా అందుబాటులో ఉంది. క్లిష్టమైన కేసులకు గుంటూరు జీజీహెచ్ రిఫరల్ సెంటర్ గా సేవల్ని అందిస్తోంది.



**మంత్రి సత్యకుమార్ చొరవతో** : గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య సేవల్లో భాగంగా అత్యాధునిక పెట్ స్కాన్ సౌకర్యాన్ని రూ. 18 కోట్లతో కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇందుకు అదనంగా మహిళలు, శిశువుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం సూపర్ స్పెషాల్టీ బ్లాక్‌ను అన్ని రకాల సౌకర్యాలతో సిద్ధంచేసింది. నిర్మాణాలకు రూ. 100 కోట్లను జింఖానా వారు వ్యయం చేయగా మిగిలిన రూ. 27 కోట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వం తరపున సమకూర్చారని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ వెల్లడించారు. అవసరాలకు నియామకాలను చేపట్టేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇక్కడ ఏడుగురు గైనిక్ ప్రొఫెసర్లు,ఆరుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 18 అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారు. 60 మంది పీజీలు, ముగ్గురు సీనియర్ రెసిడెంట్స్ ప్రస్తుతం గైనిక్ విధుల్లో ఉన్నారని సూపర్డెంట్ వివరిశీచారు. గురువారం రెండు ఆపరేషన్ లు జరిగాయని, అవసరాలకు అనుగుణంగా ఆపరేషన్ థియేటర్లు సిద్ధం చేస్తుంటామని చెప్పారు.

**డెలివరీ థియేటర్ల పక్కనే నవజాత శిశు సంరక్షణ కేంద్రంలి** : అత్యవసర సిజేరియన్ ప్రసవాలు, గర్భ సంచి తొలగింపు, అండాశయ సిస్ట్ వంటి గైనిక్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీ సహా కుటుంబ నియంత్రణ ఆపరేష న్లు, రక్తస్రావం వంటి అత్యవసర ప్రసూతి కేసుల కోసం తక్షణ సర్జరీలు, డీఎం అండ్ సీ ఎంవీఏ ప్రొసీజర్లు ఇక్కడ చేసేందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు/మెషిన్లు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో సమకూరాయి. హై-రిస్క్ కేటగిరి వారికి ప్రత్యేక వార్డు ఉంది. అబెస్ట్రిక్ ఐసీయూ ప్రత్యేకంగా ఉంది. ప్రసవానంతరం శిశువుల్లో ఉన్నత చికిత్స నిమిత్తం పంపించాల్సిన 'స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్' డెలివరీ రూము పక్కనే ఉందని గైనిక్ హెచ్ ఓ డీ డాక్టర్ అరుణ వేము తెలిపారు.

మాతా శిశు సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఆధునిక వసతులతో ఏర్పడ్డ ఈ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో భవిష్యత్తులో ఐవిఎఫ్ ట్రీట్మెంట్ కూడా అందుబాటులోనికి వస్తుందన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. డెలివరీ థియేటర్ల పక్కనే నవజాత శిశువు సంరక్షణ కేంద్రాలు చాలాచోట్ల లేవు. డెలివరీ రూముల నుంచి దూరంగా ఉండే నవజాత శిశువు సంరక్షణ కేంద్రాలకు తీసుకువెళ్లే సమయంలో ఉండే వ్యయప్రయాసలు ఇకపై ఉండవని డాక్టర్ అరుణ చెప్పారు. వర్క్ స్టేషన్లు, ఇతర అత్యాధునిక పరికరాలు/ మెషిన్లు ఇక్కడ కల్పించారు. గైనిక్ విభాగాల్లో ఏడు ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి.

**శిశువుల కోసం 'టోటల్ బాడీ కూల్ మెషిన్లు'** : బిడ్డ పుట్టిన వెంటనే ఏడ్వకుండా ఉంటే మెదడుపై దుష్ప్రభావం పడకుండా ఉండేందుకు 'టోటల్ బాడీ కూల్ మెషిన్'లు ఉపయోగిస్తున్నారు. ఇవి ప్రస్తుతం 4 అందుబాటులో ఉన్నాయి. ఈ తరహా సౌకర్యం ఇతర ఆసుపత్రుల్లో లేదు. అత్యవసర చికిత్సలో భాగంగా శిశువులు నిమిషానికి 120 సార్లు గాలిపీల్చుకునే విధంగా 'హై ప్రిక్వెన్సీ వెంటిలేటర్లు' 10 వరకు సూపర్ స్పెషాల్టీ బ్లాక్ లో ఉన్నాయి. అలాగే... గర్భంలో ఉన్నప్పుడు పేగులో చేరే వ్యర్థం ద్వారా శ్వాశ పీల్చుకునేందుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 'నైట్రిక్ ఆక్సైడ్' (వాయువు) సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని పీడియాట్రిక్ విభాగం హెచ్‌ఓడీ దేవకుమార్ చెప్పారు.

# ఈశాన్య రాష్ట్రాల ప్రగతికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **మూడు రోజుల అస్సాం, మేఘాలయ పర్యటన విజయవంతం**
- **కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : ఈశాన్య రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి, ఎకో–టూరిజం విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.

పర్యటనలో భాగంగా మేఘాలయ రాష్ట్రంలోని సౌత్ వెస్ట్ ఖాసీ హిల్స్ జిల్లాలో కేంద్ర మంత్రి విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమావేశమై గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా), జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) కార్యక్రమాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మహిళా సాధికారత, గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని అధికారులకు స్పష్టం చేశారు.

మావ్రాంగ్లాంగ్ ప్రాంతంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన వాహ్రిలాంగ్ వ్యూ పాయింట్‌ను సందర్శించిన శ్రీనివాస వర్మ అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ప్రశంసించారు. జలపాతాలు, ప్రకృతి దృశ్యాలు తనను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. మేఘాలయను సుస్థిర ఎకో–టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు అపారంగా ఉన్నాయని, పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య రాష్ట్రాల రూపురేఖలు మారిపోయాయని కేంద్ర మంత్రి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతం ప్రస్తుతం దేశ అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి విస్తృతంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు.

'అంత్యోదయ' స్ఫూర్తితో సమాజంలోని చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా పనిచేస్తున్నామని భూపతిరాజు శ్రీనివాస వర్మ పునరుద్ఘాటించారు.

# ఉపాధ్యాయుల సమస్యలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లిన ఫోర్టో నాయకులు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్‌ను ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఫోర్టో) నాయకులు కలిసి ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి. శ్రీను, మాగంటి శ్రీనివాసరావు, ఎం. మీరయ్యలు ఉపాధ్యాయ వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సీఎస్‌కు వివరించారు.

గత నాలుగు దశాబ్దాలుగా పంచాయతీరాజ్, మండల, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్‌లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ప్రొవిన్షియలైజేషన్ ప్రక్రియలో పంచాయతీరాజ్ శాఖ నుంచి పాఠశాల విద్యాశాఖకు బదిలీ చేయబడిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్--2026 ప్రకారం లోకల్ క్యాడర్‌లో చేర్చాలని కోరారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు గెజిటెడ్ క్యాడర్‌లో ఉన్నప్పటికీ ఇతర గెజిటెడ్ ఉద్యోగుల మాదిరిగా జోనల్ క్యాడర్‌గా పరిగణించకపోవడం అన్యాయమని ఫోర్టో నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో 92 శాతానికి పైగా ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు ఎంఈఓ పోస్టుల విషయంలో వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యాశాఖలో గుమస్తాలు, స్టోర్ కీపర్లు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు పొందుతున్నప్పటికీ, ఎన్నో ఏళ్లుగా బోధనా అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు చిన్న సాంకేతిక కారణాలు చూపుతూ ప్రమోషన్లు నిరాకరించడం బాధాకరమని తెలిపారు. "ఇది కేవలం పదోన్నతుల కోసం చేసే పోరాటం కాదు, ఆత్మగౌరవం కోసం చేసే ఆక్రందన" అని పేర్కొన్నారు.

ఖాళీగా ఉన్న 1100 గర్ల్స్ హై స్కూల్ ప్లస్, కో–ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ పోస్టులను అర్హులైన స్కూల్ అసిస్టెంట్లతోనే భర్తీ చేయాలని ఫోర్టో నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలను ఓర్పుతో విన్న ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సంబంధిత దస్త్రాలను పరిశీలించి న్యాయం చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్‌కు ఫోర్టో ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ భేటీలో డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి. శ్రీను, నవ్యాంధ్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు, ప్లస్ టూ పీజీటీల రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఎం. మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక ఎన్టీఆర్

- **ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**



**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్ )**: తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,యుగపురుషులు నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడును--2026 ను క్లస్టర్ 3 , గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెం గ్రామంలో కల్లూరి గార్డెన్స్ నందు ఏర్పాటుచేసిన డిజిటల్ మహానాడును తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మరియు నాయకులతో కలిసి డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొనీ, వీక్షించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు

ఈ సందర్భంగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులందరినీ ఒక్కటిగా చేసే మహాసభ "మహానాడు-2026" ఈసారి డిజిటల్ విధానంలో నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి టీడీపీ మరోసారి తన దూరదృష్టిని చాటిందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని 1,848 క్లస్టర్లలో, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో భారీ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా మహానాడులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు . "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా మహానాడు నిర్వహించడం . మహిళా సాధికారత, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై కీలక తీర్మానాలు చేయనున్నారన్నారు . అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను ప్రజలకు అందించడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఆత్మవిశ్వాసం అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘ కమిటీల సెక్రటరీలు మరియు జనరల్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించినారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీరమహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో ఉపాధ్యాయులకు అన్యాయం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో ఉపాధ్యాయులను పక్కన పెట్టి బోధనేతర సిబ్బందికి అవకాశాలు కల్పించడం పట్ల నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ముప్పై సంవత్సరాలుగా బోధనా వృత్తిలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను విస్మరించి, బోధన అనుభవం లేని బోధనేతర సిబ్బందికి జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇవ్వడం అన్యాయమని వారు పేర్కొన్నారు. జీవితంలో ఎప్పుడూ చాక్‌పీస్ కూడా పట్టని వారు జూనియర్ లెక్చరర్ పదోన్నతులకు ఎలా అర్హులవుతారని ప్రశ్నించారు.

ఉపాధ్యాయుల పదోన్నతులకు చట్టపరమైన లేదా పరిపాలనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బోధనా వృత్తికి చెందిన వారికి చెందాల్సిన జూనియర్ లెక్చరర్ పోస్టులను బోధనేతర సిబ్బందికి ఇవ్వడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న బోధనేతర సిబ్బందికి జూనియర్ లెక్చరర్ పదోన్నతుల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే జారీ చేసిన పదోన్నతులను రద్దు చేసి, అర్హత కలిగిన ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్‌టీఏ నాయకులు కోరారు.

# బూర్ల శ్రీనివాసరావుకు అభినందనలు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్)** : వైద్య ఆరోగ్య శాఖలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఐపీఎం విభాగ ఇన్‌చార్జి జాయింట్ ఫుడ్ కంట్రోలర్‌గా మచిలీపట్నం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బూర్ల శ్రీనివాసరావును నియమిస్తూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ జి. వీర పాండ్యన్ ఉత్తర్వులు జారీ చేశారు.

సమర్థ అధికారిగా గుర్తింపు పొందిన బూర్ల శ్రీనివాసరావుకు కీలక బాధ్యతలు అప్పగించడంపై ఐపీఎం విభాగ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు ఐపీఎం విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఆయన కృషి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంగళగిరిలోని డైరెక్టరేట్ ఆఫ్ ఐపీఎం ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐపీఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు సంఘం తరఫున బూర్ల శ్రీనివాసరావును అభినందించారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టీడీపీ నేతలు



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్)** : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ అడకా శ్రీనివాసరావు, క్లస్టర్ కో–కన్వీనర్ మొవ్వ వేణుబాబు, రావిపాటి సాయికృష్ణ, నాయుడు ఓంకార్, పేరం అనిత కుమారి, మల్లిబోయిన శ్రీవల్లి, కంచర్ల సాంబశివరావు, లామ్ నవమి, కూరాకుల శోభారాణి, పూలా విజయలక్ష్మి, వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపునకు శాశ్వత పరిష్కారం



**శేరిలింగంపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రూ.79.58 కోట్ల అంచనా వ్యయంతో ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2 కింద నాలాల విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా చందానగర్ డివిజన్ దీప్తి శ్రీనగర్ కాలనీలోని పటేల్ చెరువు అలుగు నుంచి గంగారం చెరువు వరకు రూ.18.92 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఆర్సీసీ బాక్స్ డ్రైన్, బెడ్, సైడ్ వాల్స్, నాలా విస్తరణ పనులను బుధవారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, ఎస్ఎన్‌డీపీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముంపు ముప్పు లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తూ సాఫీగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. పనులకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ డీఈ ధీరజ్, నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాలనీల భద్రతకే పెద్దపీట

**శేరిలింగంపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ కాలనీల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకుడు ఆంజనేయులు సాగర్ స్వయంగా దగ్గరుండి వీధి దీపాలను ఏర్పాటు చేయించారు.



రాత్రి వేళల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా రాకపోకలు సాగించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చీకటి కారణంగా జరిగే ప్రమాదాలు, అవాంఛనీయ ఘటనలను నివారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వెలుగుల కొరతతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ముందస్తు జాగ్రత్తగా ప్రత్యేక శ్రద్ధతో ఈ దీపాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాలనీల్లో భద్రతా వాతావరణంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన పరిస్థితులు కల్పించడమే తమ లక్ష్యమని ఆంజనేయులు సాగర్ స్పష్టం చేశారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** శిల్పారామంలో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మహబూబ్ నగర్‌కు చెందిన నాట్య గురువు శాంతి శిష్య బృందం చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన విశేషంగా అలరించింది.



ఈ సందర్భంగా కళాకారులు భవిష్య, మహాసేన, నిత్య, వైష్ణవి, లక్ష్య, లాస్యశ్రీ, తన్విక, శ్రీమాన్య, లలిత, మహతి, యశ్వి తదితరులు ప్రదర్శించిన గణేశ కౌతం, సూర్యాష్టకం, తాండవమాడెను శివుడు, అన్నమయ్య సంకీర్తనలు, గణేశ పంచరత్న, తరంగం, గోవింద నామాలు, జయ జయ దుర్గే, దేవ దేవం భజే, మంగళం తదితర అంశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలి

**-మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి.**





**పెద్దపల్లి, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) :** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన దాసరి మనోహర్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు, గౌడ కులస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని పలువురు కుటుంబ సభ్యులు తమ నివాసాలకు ఆహ్వానించగా, ప్రతి గడప వద్ద ప్రేమాభిమానాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై, రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, బి. ఆర్. ఎస్ మండల మల్లేశం, పెద్దాపూర్ సర్పంచ్ తోగరు శ్రీనివాస్, విలేజ్ ప్రెసిడెంట్ పురెల్ల గంగయ్య, ఉప సర్పంచ్ కనక శేఖర్, జూలపల్లి సర్పంచ్ శిరీష , తేలుకుంట సర్పంచ్ సంపత్, బి. ఆర్. ఎస్ నాయకులు కరాటే లక్ష్మణ్, గుండు మొగిలి, సాగర్, కరుణాకర్, నాగరాజు, గద్దమీద శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా.. రాయికల్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



**రాయికల్, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ యువజన మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి మొత్తం మక్కలను కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం రాయికల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత జరిగిన తొలి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణం, మండల పరిధిలోని సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆహ్వానం మేరకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సత్కరించారు. గ్రామంలో నిర్వహించిన బీరయ్య పట్నాల కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఇక రాజనగర్‌లో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన కల్వర్టు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల నాయకులు, అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ అశోక్‌కుమార్

**జగిత్యాల, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధులను సమర్థంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం వారి వద్ద అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో జరిగే ప్రతి సంఘటనను పై అధికారులకు వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ ఎస్ఐ ఉమా సాగర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్నల దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి





**-ప్రభుత్వ విప్ పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) :** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోని మొక్కజొన్నల దిగుమతి గోదామును బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు. గోదాములో చెడిపోయిన 20 వేల గన్ని సంచులను తొలగించి మొక్కజొన్నల దిగుమతికి మరింత స్థలం కేటాయించాలని ఫోన్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు కి ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుకు వస్తున్న మొక్కజొన్నల దిగుమతి ప్రక్రియను అధికారులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. గోదాములో నిరుపయోగంగా, చెడిపోయి ఉన్న సుమారు 20 వేల సంచులను వెంటనే అక్కడి నుండి తొలగించాలని, తద్వారా కొత్తగా వచ్చే మొక్కజొన్నల నిల్వకు మరింత స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో ఫోన్లో మాట్లాడి ఆదేశించినట్లు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు తెచ్చిన మొక్కజొన్నలు తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మార్కెట్ యార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించకుండా, ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని హెచ్చరించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి అసత్యపు మాటలను ఎవ్వరూ నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, సర్పంచ్ బంగారి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సదయ్య, సబ్బని రాజమల్లు గోలి సుధాకర్ మాదాసి సతీష్, శ్యామ్ మరియు కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం, ఆదుకోవాలని రైతుల ఆవేదన!



వర్గల్, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మైలారం ఐకేపీ సెంటర్ పరిధిలోని పలు గ్రామాల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ఈ వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. మైలారం, షేర్ పల్లి, చౌదర్ పల్లి, చాంద్ ఖాన్ మక్త, జబ్బాపూర్, సింగయి పల్లి, గౌరారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కుప్పలు నీటిపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు మాట్లాడుతూ రాత్రి ఒక్కసారిగా కురిసిన వర్షానికి వడ్లు తడిసిపోయి కోలుకోలేని నష్టం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పంటను సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తాము నష్టపోవాల్సి వచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా పూర్తిగా కొనుగోలు చేసి, నష్టపోయిన తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్ర కుమార్, రాచబోయిన కుమార్ గౌడ్, కుకునూర్ కనక గౌడ్, ఎర్రవాడ ప్రవీణ్, బాకీ శేఖర్, చాకలి దశరథ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## - పంట అవశేషాలను కాల్చొద్దు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

- రైతులకు అవగాహన కల్పించిన

వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి బాలబత్తుల



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : రఘునాథపాలె :మండలంలోని మల్లెపల్లి గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి బాలబత్తుల మాట్లాడుతూ పంట అవశేషాల కాల్చివేత వల్ల కలిగే నష్టాలు వివరించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యం లో రైతులునకిలీ విత్తనాల పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. నేల నమూనా సేకరణ పద్ధతులు, భూసార పరీక్షలను నిర్వహించిన తరువాతే పంటలు ఎంచుకుని దానికి తగిన విధంగా విత్తనాలను ఎంచుకోవాలన్నారు. గ్రామాల్లో లూసు విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. ముఖ్యంగా గడ్డి, కంకి, చెత్తను కాల్చడం వల్ల నేలలో తేమ శాతం తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చని సూచించారు. దీని వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్ వంటి సహజ వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.అదే విధంగా ప్రస్తుతం మార్కెట్లో నకిలీ విత్తనాలు అధికంగా విక్రయించబడుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే కొనాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని తెలిపారు. విత్తన సంచిపై ఉన్న లేబుల్, గడువు తేదీ, మొలక శాతం, కంపెనీ వివరాలు తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నకిలీ విత్తనాల వాడకం వల్ల మొలకలు సరిగా రాకపోవడం, దిగుబడి తగ్గిపోవడం, రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వివరించారు.

## నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించిన సుడా చైర్మన్, గ్రంధాలయ చైర్మన్, మార్కెట్ చైర్మన్, అర్బన్ డిసిసి అధ్యక్షులు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : భారతదేశ తొలి ప్రధాని, ఆధునిక భారత నిర్మాణ శిల్పి, పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాల్వొడ్డు నెహ్రూ చౌక్ నందు నిర్వహించిన నెహ్రూ వర్ధంతి కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, భారతదేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసిన దూరదృష్టి గల నాయకుడు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచారని,పారిశ్రామిక అభివృద్ధికి, విద్యా విస్తరణకు, శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు.ఐఐటీలు, భారీ ఆనకట్టలు, ఉక్కు కర్మాగారాలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు ఇవన్నీ ఆయన ఆలోచనల ఫలితాలే అని,"పిల్లలే దేశ భవిష్యత్తు" అని నమ్మిన నాయకుడిగా పిల్లలందరికీ "చాచా నెహ్రూ"గా చిరస్మరణీయులయ్యారని తెలిపారు.మత సామరస్యం,



జాతీయ ఐక్యత, సెక్యులర్ భావజాలం ఇవన్నీ ఆయన జీవితాంతం కాపాడిన విలువలు, భిన్నత్వంలో ఏకత్వం భారత బలమని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ మనం తీసుకోవాల్సిన సందేశం ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, షేక్ రజ్జి, నాళం సతీష్, రుద్ర గాని ఉపేందర్, అల్లే సాయికిరణ్, ధనాల వెంకటరమణ, కోసూరు ప్రసాద్, కోనేటి నారాయణ, పాలకుర్తి నాగేశ్వరరావు, ఏలూరు శ్రీనివాసరావు, జాకీర్, దేవర వెంకన్న, తొగరు భాస్కర్, జానీ, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య, మరాఠి రమేష్, ఎమ్మే రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఎన్ ఎస్ పి కాలువ స్థలం దర్జాగా కబ్జా



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నడి రోడ్డు లో ఉన్న మమతా రోడ్డు నుండి గొల్లగూడెం కు పోయే రోడ్డుకి ఎడమవైపు ఉన్న స్థలం కార్పొరేషన్ పరిధిలో గల 11 వ డివిజన్ లో ఎన్ ఎస్ పి కాలువ స్థలం సుమారు 200 గజాలు ఆక్రమణకు గురవుతుంది. దర్జాగా పట్టపగలు కబ్జా చేస్తూ ఉన్న స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ సోదరుడు ఎటువంటి డాక్యుమెంట్స్ లేకున్నా ఐరన్ పోల్స్ తో నిర్మాణం చేస్తున్నారు. పాత ఎన్ఎస్పి కాలువ స్థలం గజం ధర 50 వేల రూపాయలు ఉంటుంది సుమారు కోటి రూపాయలు విలువ గల భూమిని దర్జాగా కబ్జా చేస్తూ ఉన్న ఆ కార్పొరేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండటాన్ని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలు,సామాన్యులు గుడిసెలు వేసుకుంటే కూల్చివేత హైడ్రా పేరుతో హడావుడి చేసే అధికారులు ఇప్పుడు ఎటుపోయారు అని స్థానికులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు, అంగన్వాడి స్కూలుకు ప్రథమ చికిత్స కేంద్రానికి చక్కగా పనికొస్తుంది అని ఆ ప్రాంత వాసులు తెలిపారు. అలాంటి లక్షల రూపాయలు స్థలాన్ని వారు కబ్జా చేస్తుంటే అడిగే నాధుడే లేకుండా పోయింది . ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు కళ్ళు తెరిచి చూడండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృధాగా పోనీయకుండా చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## బాల్య వివాహాలు వద్దు పడమటి తండా గ్రామంలో అవగాహన సదస్సు

= సర్పంచ్ వినోద్ రాథోడ్

**18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండిన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు = సర్పంచ్ వినోద్ రాథోడ్**



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం మే 28 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ...బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అలాగే 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు మరియు 21 ఏళ్లు నిండిన తర్వాత అబ్బాయిలకు వివాహాలు చేయాలని వినోద్ రాథోడ్ ఈ సందర్భంగా తెలియజేశారు లేనియెడల బాల్యవివాహాలు చేసినట్లయితే లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు



రెండు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు 1098 100 112 181 నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కాట్రావత్ వినోద్ రాథోడ్, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను, సేవ్య, రాజేష్, బుజ్జి, జ్యోతి, గ్రామ సెక్రటరీ దివాకర్ మరియు గ్రామ మహిళా తల్లులు అందరు పాల్గొన్నారు

## దేవరకొండ నాగాచారి కి నివాళులు అర్పించిన ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగరం శ్రీకృష్ణ నగరకు చెందిన టూవీలర్ మెకానిక్ దేవరకొండ నాగాచారి మృతి పట్ల ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు వంగాల కొండలరావు సంతాపం , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బుధవారం నాగాచారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం దేవరకొండ నాగాచారి అంత్యక్రియలు ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ మృతి చెందిన నాగాచారి కుటుంబానికి తోటి మెకానికులందరూ ప్రస్తుతానికి 60 వేల రూపాయలు అందించారు . ఈరోజు యూనియన్ ఉండటం వల్ల ఇలాంటి కార్యక్రమం చేయడం జరిగింది. మెకానిక్ అందరూ వారి కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సోదరులందరూ పాల్గొన్నారు.

## కేశంపేటలో మహిళా వారోత్సవాల సమావేశం




కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : కేశంపేట మండలంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా మండల సమైక్య జనరల్ బాడీ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల బలోపేతం, పొదుపు అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు.అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, లక్ష్యాలు, గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన అభివృద్ధి పనులు మరియు ఇప్పటివరకు సాధించిన ప్రగతి వివరాలను సభ్యులకు తెలియజేశారు. మహిళా సంఘాలు మరింత చురుకుగా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, సీడిపిఓ ఉదయ, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపిఎం కవిత, ఎంఎస్ ఓబీ భాగ్యలక్ష్మి, గీత, ఎంఎస్ ఈసి సభ్యులు, అన్ని సీసీ లు, వివోఏ లు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పేదల సంక్షేమం కోసం కృషి : భట్టి విక్రమార్క మల్లు




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 'సంజీవరెడ్డి భవన్'లో నిర్వహించిన జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు



అందించవచ్చని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో చేపట్టబోయే ప్రజా చైతన్య కార్యక్రమాలు, రాజకీయ వ్యూహాలపై కమిటీ సభ్యులతో కలిసి విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో డీసీసీ నూతి సత్యనారాయణ గౌడ్ , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సున్నం రాధ 19వ వర్ధంతి



చింతూరు, (జర్నలిస్ట్ ఫైల్) : వీఆర్ పురం మండలంలోని గుల్లెట్ వాడ గ్రామం లో 19 సంవత్సరాల క్రితం పోలీసుల ఎన్కౌంటర్లో మృతి చెందిన కామ్రేడ్ సున్నం రాధ 19వ వర్ధంతి ని ఘనంగా బుధవారం నిర్వహించారు. న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు, రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా దూలన్న ఆధ్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కుంజా దూలయ్య మాట్లాడుతూ సున్నం రాధ, రేవుల సుధాకర్ ఆశయాలను సాధిద్దామని పేర్కొన్నారు. సమావేశంలో న్యూ



డెమోక్రసీ నాయకులు గొర్రె సత్యనారాయణ, వంజం మూర్తి, సున్నం రంగమ్మ, గుట్టప్ప, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగ ఫ్రీ ప్రాక్టీస్



చింతూరు, (జర్నలిస్ట్ ఫైల్) : చింతూరు లోని శబరి నది ఒడ్డున బుధవారం జూన్ 25 ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగ నిర్వహించారు.చింతూరు సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్, బ్రాంచి ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ ఫ్రీ ప్రాక్టీస్ నిర్వహించారు. సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ సిబ్బంది,పోస్టల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొని యోగా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షుడు డాక్టర్ యస్ కే హనీఫ్ యోగ గురించి శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా శిక్షణ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు నియమ నిబంధనలతో యోగా నేర్చుకుని సమాజానికి దేశానికి ఆదర్శంగా ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది కృష్ణ, కృష్ణ అర్జున్, అల్లి శ్రీను, రవ్వ సీతారామయ్య, అల్లి హిరణ్, పులి వెంకటనారాయణ, రవితేజ అభిరామ్ కృష్ణ మనీ కంట, ధనరాజ్, భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- ఘనంగా వర్చువల్ డిజిటల్ మహానాడు



వరంగల్ ప్రతినిధి, మే 28 (జర్నలిస్ట్ ఫైల్) : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సిద్ధాంతాలు, అభివృద్ధి దృక్పథం, ప్రజాసేవ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ధ్యేయంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు ప్రకటించారు. తెలంగాణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఇన్చార్జ్ చాడ మరియా అధ్యక్షతన టిడిపి వర్చువల్ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ లో ఓప్రైవేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దేశ అభివృద్ధికి ముఖ్యంగా హైదరాబాద్ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు. హైదరాబాదులో ఐటీ రంగా విస్తరణ మౌలిక వసతుల అభివృద్ధి యువతకు ఉపాధి అవకాశాల కల్పనతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సురేఖ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, నాయకులు జి.ఎల్ శ్రీధర్, పాషికంటి రమేష్, శరత్ హనుమకొండ సాంబయ్య, నల్లకుంట రవి, నాగవెల్లి సురేష్, బైరపాక ప్రభాకర్, ముక్కిరాల జనార్దన్ రావు, కందుకూరి నరేష్, పిట్టల శ్రీనివాస్, పోతరాజు అనిల్, నీలం పరుశురాములు, నల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.



## మహానాడు వేడుక.. రాష్ట్ర ప్రగతి గీతిక



- గుంటూరు తూర్పులో వైభవంగా మహానాడు వేడుకలు
- ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు తూర్పు కార్యాలయంలో కేక్ కటింగ్
- జెండా ఆవిష్కరణ, అన్నదానం కార్యక్రమాలు
- టీడీపీ శ్రేణుల్లో నమ్మకాన్ని పెంచిన మహానాడు

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** మహానాడు మహోత్సవ వేళ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణుల గుండెల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు మహానాడు రెండో రోజైన గురువారం గుంటూరు తూర్పు కార్యాలయంలో టీడీపీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. తొలుత స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అన్నదానం చేశారు. తెలుగు రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని దశదిశలా విస్తరింపజేసిన అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీతో యువ నాయకులు నారా లోకేశ్ సంకల్పంతో ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు మహానాడు ఒక వేదికగా మారిందని చెప్పారు.

పసుపు జెండా పేదల అండ అనే విషయాన్ని గత 40 ఏళ్లకుపైగా తెలుగుదేశం పార్టీ చేసి చూపిందని తెలిపారు. మహానాడు వేదికగా ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నారా లోకేశ్ ఇచ్చిన తీర్మానం చరిత్రాత్మకమని చెప్పారు. మహానాడు వేడుక.. రాష్ట్రభవితకు ప్రగతి గీతికగా మారుతుందని పేర్కొన్నారు.

మహానాడు పండుగ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్నే కాకుండా నమ్మకాన్ని కూడా పెంచిందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అభివృద్ధికి బాటలు పరిచామని చెప్పారు.

గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు అరాచకపాలన సాగిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకే అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లారని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్, రాజా మాస్టర్, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కలెక్టర్



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ ఘన నివాళులు అర్పించారు. అధికారిక వేడుకలలో భాగంగా మంగళగిరి ఎం.టి.ఎం.సీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, మహానాయకుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా సామాన్య ప్రజల జీవనోన్నతికి అవిశ్రాంతంగా కృషి చేశారని పేర్కొన్నారు. "తెలుగువాడికి తెలుగు వెలుగు" అనే నినాదంతో తెలుగు భాష, సంస్కృతికి విశేష గౌరవం తీసుకువచ్చి లక్షలాది మంది ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడని తెలిపారు.

పేదవాడి ఆకలి తీర్చేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన నాయకుడు ఎన్‌టీఆర్ అని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం అందిస్తున్నారని చెప్పారు. తెలుగు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యానికి ఎన్‌టీఆర్ మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు. సమాజస్థితిగతులను మార్చేందుకు ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలు చిరస్మరణీయమని అన్నారు.

ఇదిలా ఉండగా, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌టీఆర్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక అధికారి రమ్య, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మల్లేశ్వరి, ఎం.టి.ఎం.సీ కమిషనర్ అలీం భాష తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33% రిజర్వేషన్‌తో మహిళా శక్తికి నిజమైన గౌరవం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళా సాధికారతపై ధన్యవాద తీర్మానానికి మద్దతుగా భావోద్వేగ ప్రసంగం చేసిన ఎమ్మెల్యే & పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంతోషం, అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందన్నారు. "హ్యాపీ, హెల్దీ, వెల్దీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు లక్ష్యం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం, ఆర్థిక సామాజిక ఉన్నతి కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ ప్రయాణం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ సాగిందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుండి నేటి యువనేత నారా లోకేష్ వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పోరాడారని తెలిపారు. ఆగస్టు సంక్షోభం నుంచి యువగళం పాదయాత్ర వరకు తెలుగుదేశం పార్టీ ఎన్నో రాజకీయ తుఫాన్లను ఎదుర్కొన్నప్పటికీ మరింత బలంగా ఎదిగిందన్నారు.

2014 రాష్ట్ర విభజన తర్వాత తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లో కూడా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, కానీ తరువాతి పాలనలో రాష్ట్రప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. "ఆడపడుచుల కన్నీరు, తల్లుల ఆవేదన, కార్యకర్తలపై జరిగిన దాడులు తెలుగుదేశం పార్టీని మరింత కఠినంగా మార్చాయి" అని పేర్కొన్నారు. కొన్ని సంఘటనలు ఆవేదన కలిగిస్తే మరికొన్ని రక్తం మరిగించేలా చేశాయని, కానీ నిప్పుల కొలిమిలోనూ పోరాడే శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు.

తాను ఈ వేదికపై ఎమ్మెల్యేగా, పొలిట్ బ్యూరో సభ్యురాలిగా మాత్రమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందిన రజక జాతి ముద్దుబిడ్డగా, ఒక సాధారణ కార్యకర్తగా మాట్లాడుతున్నానని గళ్ళా మాధవి తెలిపారు. "ఈ రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న వల్లే సాధ్యం. ప్రజల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహర్షి చంద్రన్న నాయకత్వమే రాష్ట్రానికి దిక్సూచి" అని కొనియాడారు.

"జై చంద్రన్న అంటూ ప్రాణాలను సైతం లెక్కచేయని కార్యకర్తలు మన బలం. మంచికి మంచి, చెడుకు చెడు అనే సిద్ధాంతంతో పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండలోని గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతున్న క్లస్టర్ మహానాడు రెండవ రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండప ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ లబ్ధప్రతిష్ఠులని, ఆయన పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, నేడు నవశకాన్ని లిఖిస్తోందని పేర్కొన్నారు. ఆ మహానాయకుడి ఆశయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

మహానాడు రెండవ రోజు సంబరాలు వినుకొండలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో క్లస్టర్ల మహానాడుకి తరలివచ్చారు. వేడుకల ప్రాంగణాన్ని సందర్శించిన జీవీ ఆంజనేయులు.. అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కరచాలనం చేస్తూ, వారిని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తల కలయిక తో మహానాడు సభ ప్రాంగణం అంతా జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తింది. కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ మహానాడు వేడుకలు విజయవంత మాయ్యాయి.

## గుంటూరు పశ్చిమలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహావిష్కరణ మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి విగ్రహాన్ని ఆవిష్కరించి ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వయంగా తినిపిస్తూ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం రాజకీయ సభ మాత్రమే కాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకమని, పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చిందని, ఈసారి మహానాడు "స్త్రీశక్తి" థీమ్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తున్నామని, మహానాడు సందర్భంగా పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేసి గ్రామస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచిస్తూ, ఎన్టీఆర్ చూపిన ఆత్మగౌరవ మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

## బ్రహ్మంగారిమఠం మండల చరిత్రలో ఇది ఓ సువర్ణ అక్షరం లిఖించుకునే రోజు

- మండలంలో మొట్ట మొదటిసారి నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్
- ఉద్యోగ జాబ్ మేళా ద్వారా 109 గాను 89 మందినీ ఎంపిక
- రానున్న రోజుల్లో మరికొన్ని కంపెనీల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తా అంటున్న ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్
- నిరుద్యోగులకు ఇదొక సువర్ణ అవకాశం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారి మఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నేటి నుండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు గురువారం ఎంపికైన ఉద్యోగులకు బ్రహ్మంగారిమఠం నుండి ఉచిత బస్సులు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మా శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి కి ఈ కళాశాల సభ్యులు ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి సహాయ సహకారాలతో కడపలోని ప్రముఖ కంపెనీ ఆయన ఛానల్ పే వారిని సంప్రదించి మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని నేటి నుండి వారికి ఉద్యోగం లో నియామక పత్రాలను అందించి నియమిస్తున్నామని అందుకుగాను ఇక్కడి ప్రాంతం వారికి ప్రతిరోజు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత భోజన సౌకర్యం వైద్య సౌకర్యం కల్పించి ఆకర్షణీయమైన జీతభత్యాలతో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని వారు చేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్‌టిఆర్‌కి ఘన నివాళి



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** స్వర్గయ్య నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండలం టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహానాడు డే -2 కార్యక్రమంలో పాల్గొని వర్చువల్ లో చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలి అంటూ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి సొసైటీ చైర్మన్ వెల్లటూరి సాంబశివరెడ్డి సీనియర్ టిడిపి నాయకులు ముడమాల పోలిరెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసరెడ్డి ఆవుల దస్తగిరి మాజీ సొసైటీ చైర్మన్ చిలేఖాంపల్లి నాగేశ్వర్ రెడ్డి మేకల సుధాకర్ చిలమల నాగయ్య మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చిలమల నారాయణ మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు రామ సుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ పురుషోత్తం రెడ్డి జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీదు పండుగ వేళ మైనార్టీల గుండెల్లో ఆనందాన్ని నింపిన ఎమ్మెల్యే పుట్టా



- మైదుకూరు చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం ప్రకటించిన ఎమ్మెల్యే
- ముస్లిం సోదరుల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్మశాన వాటికకు స్థలం ప్రకటించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు(జర్నలిస్ట్ ఫైల్ ):** రాజకీయాలు అంటే కేవలం ఓట్లు,సీట్లు మాత్రమే కాదు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వారి భవిష్యత్తు తరాల ఇబ్బందులను ముందుగానే గుర్తించి పరిష్కార మార్గాలు చూపించడం నిజమైన ప్రజాసేవ అని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మరోసారి నిరూపించారు.

పవిత్రమైన బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా మైదుకూరు పట్టణ ముస్లిం మైనారిటీ సోదరుల ఎన్నో ఏళ్ల కోరికను నెరవేర్చే దిశగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటిక (కబ్రస్తాన్) కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే చారిత్రాత్మక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పండుగ అనేది ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలి. ఈ పవిత్రమైన రోజున నా ముస్లిం సోదరుల ముఖాల్లో ఆనందాన్ని చూడటం నాకు నిజమైన పండుగ. పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా రాబోయే రోజుల్లో స్మశాన వాటికల కొరత వల్ల ఏ ఒక్క కుటుంబం కూడా ఇబ్బంది పడకూడదనే దూరదృష్టితో ఈ స్థలాన్ని ప్రకటిస్తున్నాం.

మనుషుల మధ్య బంధాలు ఎంత ముఖ్యమో, కడసారి వీడ్కోలు సమయంలో ఆత్మగౌరవం కూడా అంతే ముఖ్యం. ఈ నిర్ణయం ముస్లిం సోదరుల పట్ల నాకున్న ప్రేమ, బాధ్యతకు నిదర్శనం.

మతసామరస్యం సర్వమత సమానత్వానికి మైదుకూరు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.

ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడు ముస్లిం మైనారిటీ పెద్దలు యువకులు,మహిళలు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

పండుగ పూట ఎమ్మెల్యే మాకు ఇచ్చిన ఈ గొప్ప కానుకను మా తరం ఎప్పటికీ మరువదు అంటూ ముస్లిం సోదరులు భావోద్వేగానికి లోనవుతున్నారు.

ఈ నిర్ణయంతో మైదుకూరు నియోజకవర్గంలో పుట్టా సుధాకర్ యాదవ్ గారు కేవలం ఎమ్మెల్యేగానే కాకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలిచే నాయకుడిగా ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు.

# జలవనరుల శాఖలో ఎఫ్‌ఏసీల వివాదం... ఇంజనీరింగ్ వర్గాల్లో అసంతృప్తి...!



**కడప (జర్నలిస్ట్ ఫైల్ ):** కడప జిల్లాలో వాటర్ రిసోర్సస్ డిపార్ట్మెంట్ శాఖలో పదోన్నతుల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్ (AE) దాదాపు తన మొత్తం సేవా కాలాన్ని క్వాలిటీ కంట్రోల్ విభాగంలో కొనసాగిస్తూ అదే సమయంలో ఏఈ హోదాలోనే ఉండి ఫుల్ అడిషనల్ ఛార్జ్ (పేస్ ) పేరుతో రెండు నుంచి మూడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (DEE) పోస్టులను నిర్వహించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం 2025 సంవత్సరంలో డీఈఈగా పదోన్నతి పొందిన ఆయన, ఇప్పుడు నేరుగా కీలకమైన డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ) పదవిని పొందేందుకు తీవ్ర స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారని శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ఇదే సమయంలో తమకంటే ఎంతో సీనియారిటీ అనుభవం కలిగిన అధికారులు ఉన్నప్పటికీ వారిని పక్కనబెట్టి, రాజకీయ మరియు పరిపాలనా ప్రభావాలను ఉపయోగించుకుని ఉన్నత పదవిని సాధించేందుకు ప్రయత్నించడం పట్ల జిల్లాలోని పలువురు ఇంజనీర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శాఖలో దాదాపు 20 సంవత్సరాలకు పైగా సేవలందించిన అనేక మంది ఇంజనీర్లు ఇప్పటికీ ఒక్క పదోన్నతికోసం ఎదురు చూస్తూ ఉండగా కొందరు మాత్రం పేస్ విధానాన్ని ఆయుధంగా చేసుకుని వరుస పదోన్నతులు పొందడం శాఖలోని నిబద్ధత కలిగిన ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకంగా క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసే సమయంలో ఫీల్డ్ అనుభవం లేకుండానే కీలక పోస్టులను నిర్వహించడం, అనంతరం అదే అనుభవాన్ని ఆధారంగా చూపిస్తూ పదోన్నతులు పొందడం పరిపాలనా నైతికతకు విరుద్ధమని పలువురు సీనియర్ ఇంజనీర్లు పేర్కొంటున్నారు. పేస్ విధానం తాత్కాలిక బాధ్యతల కోసం మాత్రమే ఉద్దేశించబడినప్పటికీ, దానిని పదోన్నతులకు మెట్టుగా ఉపయోగించుకోవడం వల్ల అసలు అర్హులైన అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

శాఖలో నిజాయితీగా, నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తున్న అధికారులు సంవత్సరాల తరబడి పదోన్నతుల కోసం నిరీక్షిస్తుండగా, కొందరు మాత్రం అధికార వర్గాలకు దగ్గరగా ఉండటం ద్వారా వేగంగా ఎదుగుతున్నారనే భావన ఇంజనీరింగ్ వర్గాల్లో బలపడుతోంది. దీనివల్ల శాఖలో పని చేసే ఉద్యోగులలో తీవ్ర నిరుత్సాహం నెలకొనడమే కాకుండా పరిపాలనా వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా, సంవత్సరాలుగా రెగ్యులర్ ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఇంజనీర్లకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఉద్యోగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అర్హత, సీనియారిటీ, సేవా అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా పదోన్నతులు కల్పించాలని, ప్రభావాలు మరియు తాత్కాలిక బాధ్యతల ఆధారంగా కాకుండా నియమ నిబంధనల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

లేకపోతే శాఖలో నిజాయితీగా పనిచేస్తున్న ఉద్యోగుల ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో అత్యంత కీలకమైన డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ పోస్టు నియామకంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని, సీనియారిటీ, అర్హత, అనుభవం మరియు సేవా రికార్డును పరిగణనలోకి తీసుకుని మాత్రమే నియామకాలు చేపట్టాలని ఇంజనీర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇంజనీరింగ్ శాఖలో జరుగుతున్న ఈ పరిణామాలపై ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అర్హులైన అధికారులకు న్యాయం చేయాలని పలువురు ఉద్యోగలు కోరుతున్నారు. అలాగే, చాలా కాలంగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హత కలిగిన ఇంజనీర్లకు త్వరితగతిన రెగ్యులర్ ప్రమోషన్లు కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఎన్టీఆర్‌పై బీజేపీకి ప్రత్యేక గౌరవం



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

**కైకలూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగు జాతి గర్వకారణమైన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను కైకలూరు నియోజకవర్గంలోని తామరకొల్లు గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో సామాన్య ప్రజలకు ప్రాధాన్యం కల్పించి, పేదల సంక్షేమానికి కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహానుభావుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.
ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. పేదల కోసం రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థానం సంపాదించుకున్నారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలికిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారని పేర్కొన్నారు.
అనంతరం నాయకులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్లేస్‌మెంట్ డ్రైవ్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** మంగళగిరి సమీపంలోని ఆత్మకూరులో ఉన్న నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ ఐకాన్ ఫార్ములేషన్స్ ఆధ్వర్యంలో గురువారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాత పరీక్షలు, ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబర్చి మంచి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్ల ప్రదానోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఐకాన్ ఫార్ములేషన్స్ ప్రతినిధులు ఎం.ఈ.వీ.యల్ నరసింహారావు (హెడ్ ఆఫ్ ప్లాంట్ ఆపరేషన్స్), కె. వాసు (ప్రొడక్షన్ మేనేజర్), బి. కోటేశ్వరరావు (హెచ్‌ఆర్ మేనేజర్) సంస్థలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, బాధ్యతలు, వేతన విధానం, విద్యార్హతలు, సెలవుల విధానం గురించి విద్యార్థులకు వివరించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.
రాబోయే ఏడు రోజుల్లో ఎంపికైన విద్యార్థులకు ఈ-మెయిల్ ద్వారా అపాయింట్‌మెంట్ లెటర్లు పంపనున్నట్లు వెల్లడించారు. ప్రొడక్షన్, క్యూ.ఏ, క్యూ.సీ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి ఎం. ప్రశాంతి స్వాగత ప్రసంగం అందించారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 70 మంది బి.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఫార్మాస్యూటికల్ రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ టీమ్ సభ్యులు శ్రీమతి ఎం. ప్రశాంతి, వి. జోజిబాబు, సి. హెచ్. భర్గవ గోపి సమన్వయం చేశారు.

## వేసవి సెలవుల ముగింపు వేళ చిన్నారుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి



- గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ముఖ్యంగా పిల్లలు సరదా కోసం కృష్ణానది, చెరువులు, కాలువలు, బావులు, నీటి కుంటలు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
పిల్లలు ఈత కొట్టేందుకు లేదా స్నానాల కోసం ప్రమాదకర నీటి ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉందని, నీటి లోతు తెలియక లేదా ప్రవాహ వేగానికి లోనై ప్రమాదాలు సంభవించే అవకాశముందని ఎస్పీ తెలిపారు. అందువల్ల పిల్లలను ఒంటరిగా పంపవద్దని సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉంటున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో పిల్లలు బయట తిరగకుండా ఇంట్లోనే ఉండేలా చూడాలని సూచించారు. గతంలో జరిగిన నీటి ప్రమాదాల గురించి పిల్లలకు అవగాహన కల్పించి, సరదా ప్రాణాంతకంగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సెలవుల సమయంలో పిల్లలను ఆటలు, కథల పుస్తకాలు చదవడం, వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనడం వంటి ఉపయోగకర కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు.
కృష్ణానది తీర ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు నది ఉధృతిని గమనించి, హెచ్చరిక బోర్డులు ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగవద్దని హెచ్చరించారు.
"పిల్లల భవిష్యత్తు, వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత. వేసవి సెలవుల్లో ఏ కుటుంబంలోనూ విషాదం చోటుచేసుకోకూడదన్నదే మా ఉద్దేశ్యం. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది. ప్రజలు కూడా సహకరించాలి" అని ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవించిన వెంటనే 100 లేదా 112కు, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు..

# తెలుగు వాడి ఖ్యాతి విశ్వ ఖ్యాతి : ఎమ్మెల్సీ ఆలపాటి

- ఘనంగా 103వ ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- జెండాను ఎజెండాగా చేసుకున్న పార్టీ టిడిపి.. ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి,( జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రధాని మోడీ ఆలోచన విధానంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త విధానంతో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ని పురస్కరించుకొని పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేయటానికి రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్ విధానంలో హైబ్రిడ్ మహానాడు ను నిర్వహించినట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారకరావు 103వ జయంతిని పరిష్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ ఆలపాటి తో పాటు గా పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి కేకు ను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గా నందమూరి ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా వున్నా తెలుగువారు ఎంతో వైభవంగా జరుపుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. రాజకీయాలకు కొత్త అర్థాన్ని ఇచ్చి సంక్షేమానికి పెద్ద పేట వేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి దేంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన తెలిపారు. ఎన్టీ రామారావు పాలన చేసిన ఏడు సంవత్సరాలు అయినప్పటికీ కూడా కరణాలను, మునుసుబులను, సమితులను రద్దు చేశారని ఎమ్మెల్సీ ఆలపాటి గుర్తు చేశారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న మాటలను స్వర్గ ఎన్టీఆర్ ఆచరణాత్మకంగా అమలు చేశారని ఎన్టీఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పాలనను ఆయన కొనియాడారు. నాగలి, చక్రం, పసుపు, గూడు గుర్తులు ఇవన్నీ కూడా సామాజిక మానవునికి సంబంధించిన అంశాలని అసామాన్యునిగా, కళాకారుడుగా, రాజకీయవేత్తగా, సంపూర్ణత కలిగిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఆయన తెలియజేశారు.
ఎన్టీఆర్ ఒక చరిత్ర అయితే నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక వర్తమానం అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 44వ మహానాడును అత్యంత వైభవంగా జరుపుకున్నట్లు ఆయన అన్నారు. పార్టీ నాయకత్వాన్ని గ్రామస్థాయి నుండి బూతు స్థాయి వరకు శక్తివంతంగా సమర్థవంతంగా నిర్మాణాత్మకంగా తయారు చేయటం జరుగుతుందని ఎన్నో దిశలు దశలు ఆటుపోటులు అధిగమించి ఎవరికోసం అయితే ఈ తెలుగుదేశం పార్టీ పుట్టిందో ఆ సమాజ అభివృద్ధి కోసం, ప్రగతి కోసం, సమాజంలోని అట్టడుగులో వున్నా ప్రజానీకాని యొక్క ఆకలి తీర్చడానికి వ్యక్తుడు పొట్టకి గుప్పెడు అన్నం పెట్టడమే నిజమైన ప్రజాస్వామ్యమని అదే నిజమైన ఈజమని చెప్పిన ఆనాటి యుగపురుషుడు యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఈ సమాజాన్ని ముందుకు తీసుకు వెళుతున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు.
భావితరానికి దిక్సూచిగా తాతకి తగ్గ మనవడిగా తండ్రికి తగ్గ తనయుడిగా యువ నాయకుడు లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల హృదయాన్ని గెలుచుకొని నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని యువ గళాన్ని తన గళంగా చేసుకున్న యువ నాయకుడు లోకేష్ అని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నాశలు కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ తెనాల నియోజకవర్గ ఇన్చార్జి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పరిష్కరించుకొని పట్నంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ కుదూస్, నమ్మపనేని సుధాకర్, డాక్టర్ శేషగిరిరావు, మహేష్, పలువురు నాయకులు మహిళలు మధు కోనేరు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహానాడు - "ప్రజల పండుగ": రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం

- టీడీపీ సంచలన నిర్ణయం
- వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33% సీట్లు!
- స్త్రీ శక్తిని 'మహాశక్తి'గా మార్చే దిశగా లోకేష్ చరిత్రాత్మక తీర్మానం..
- జగన్‌పై సొంత పార్టీలో 'అసంతృప్తి
- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు...



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు-2026', రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ వేడుక, మహిళా సాధికారతకు అద్దం పడుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు వేదికగా చేసిన ప్రకటన రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.
పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినా, పొందకపోయినా.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం అసెంబ్లీ, లోక్ సభ సీట్లు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కొనియాడారు.
టీడీపీ భవిష్యత్తును నడిపించడంలో మహిళలు పురుషులతో సమానంగా అడుగులు వేయాలి. మనకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు అవసరం" అని నారా లోకేష్ చేసిన పిలుపు మహానాడులో ప్రధానాకర్షణగా నిలిచింది.
పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలకు మార్గదర్శకంగా నిలుస్తుందని సానా సతీష్ బాబు తెలిపారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది తెలుగు ప్రజలందరి పండుగని ఆయన పేర్కొన్నారు.
పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడుకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.

**జగన్‌పై సొంత పార్టీలో అసంతృప్తి సెగలు**

మరోవైపు, ప్రతిపక్షనేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీరుపై ఎంపీ సానా సతీష్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ తీసుకుంటున్న నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడంతో ఆయన సొంత పార్టీ కార్యకర్తలే అసహనానికి గురవుతున్నారని ఆరోపించారు. రాజకీయంగా అభద్రతా భావంతో ఉన్న జగన్, రోజురోజుకూ ప్రజల్లో పట్టు కోల్పోతున్నారని విమర్శించారు.
ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేని నిర్ణయాలు తీసుకుంటూ, తన పార్టీని జగన్ గందరగోళంలోకి నెట్టేస్తున్నారు" అని ఎంపీ ఎద్దేవా చేశారు.

## ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ ప్రారంభించిన బీజేపీ అధ్యక్షులు మాధవ్



**ఏలూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రారంభించారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కౌంటర్‌ను ప్రారంభించారు. అనంతరం పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని అన్నారు. అవసరమైన వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ సేవా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సేవా సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో ఘనంగా డిజిటల్ మహానాడు



**బాపట్ల (జర్నలిస్ట్ ఫైల్ ):** బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో ఘనంగా 'డిజిటల్ మహానాడు' కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలో డిజిటల్ మహానాడు కార్యక్రమాలు రెండో రోజు కూడా వైభవంగా జరిగాయి. బాపట్ల పట్టణంలోని 'వి కన్వెన్షన్ హాల్' తో పాటు బాపట్ల మండలం వెదుళ్ళపల్లి, కర్లపాలెం మండలం పెద గొల్లపాలెం గ్రామంలోని కళ్యాణ మండపం, మరియు కర్లపాలెం పెద్దింటమ్మ దేవాలయ వద్ద కళ్యాణ మండపంలోఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ డిజిటల్ మహానాడు కార్యక్రమాలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి క్లస్టర్ పరిధిలోని ఐదుగురు చొప్పున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత భోజన విరామ సమయంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే స్వయంగా భోజనాలు వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

## వీర్ సావర్కర్ ఆశయాలే బీజేపీకి మార్గదర్శకం

- సావర్కర్ జయంతి సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఘన నివాళులు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో వీర్ వినాయక దామోదర్ సావర్కర్ 143వ జయంతి వేడుకలను గురువారం గుంటూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సావర్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు తుంగ యశ్వంత్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయితి ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సావర్కర్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం అపూర్వమని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం విధించిన జీవిత ఖైదుతో అండమాన్ సెల్యులర్ జైలులో ఆయన అనుభవించిన కఠిన కారాగార శిక్షలను గుర్తు చేశారు.
జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సావర్కర్ దేశానికి చేసిన సేవలను నేటి తరం తెలుసుకొని స్ఫూర్తి పొందాలని సూచించారు.
సరస్వతి విద్యాపీఠం గుంటూరు విభాగ్ పెద్దలు వ-నమా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గుంటూరు జిన్నా టవర్ నుంచి బస్టాండ్ వరకు ఉన్న రహదారికి గతంలో వీర్ సావర్కర్ రోడ్‌గా నామకరణం చేశారని, ఆ పేరును అధికారికంగా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయితి ప్రదీప్ మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో సావర్కర్ యువ వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. శివాజీ స్కాలర్‌షిప్‌తో లండన్ వెళ్లి బారిస్టర్ విద్యాభ్యాసం కొనసాగిస్తూ అక్కడ కూడా స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను భారతదేశానికి తీసుకొచ్చి అండమాన్ సెల్యులర్ జైలులో నిర్బంధించిందని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత హిందూ మహాసభను బలోపేతం చేస్తూ జాతీయవాదుల ఐక్యత కోసం కృషి చేశారని వివరించారు.
ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చల్లా కౌశిక్, జిల్లా కమిటీ సభ్యులు రామిశెట్టి గోపి, గణ, రాజా, సురేంద్ర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తురగా రామారావు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కొర్ర శ్రీనునాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దారా అంబేద్కర్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఎస్.కే. సాంబశివరావు, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ భావజాలంతో బీజేపీ కార్యకర్తలు పనిచేయాలి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్





**కైకలూరు, (జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్--2026 కార్యక్రమం ఏలూరు జిల్లా కైకలూరులో గురువారం ఘనంగా ప్రారంభమైంది. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట పటిమ పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రశిక్షణ వర్గానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య వక్తగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ' సిద్ధాంతమే భారతీయ జనతా పార్టీ ఆలోచనా విధానానికి మూలస్తంభమని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరేలా చేయడమే బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని సూచించారు.
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, సామాజిక అంశాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం కలిగిన కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు.
దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రజల్లో అపోహలు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించాలని అన్నారు. కార్యకర్తలు వ్యక్తిగత ప్రయోజనాలకంటే పార్టీ, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
ప్రశిక్షణ వర్గంలో పార్టీ భావజాలం, సంస్థాగత నిర్మాణం, సోషల్ మీడియా వినియోగం, ఎన్నికల నిర్వహణ, ప్రజా సమస్యలపై పోరాట విధానం, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక కాలాంశాలు నిర్వహించారు. అనుభవజ్ఞులైన పార్టీ నాయకులు, శిక్షకులు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467